# మాదిరెడ్డి సులోచన

# వారసులు



# వారసులు

(నవల)

మాదిరెడ్డి సులోచన

నవోదయ పబ్లిషర్స్

కారల్‌మార్క్స్ రోడ్డు, విజయవాడ - 2

**VAARASULU** (Novel)
Madireddi Sulochana

© M. Ramakrishna Reddy

*Published by :*
Navodaya Publishers
Karl Marx Road
Vijayawada - 520 002
Phone : (0866) 2573500
email : vjw_booklink@yahoo.co.in

September 2008

*Laser Type Setting :*
**Sri Sri Printers**
Vijayawada - 520 002
Phone : 9490634849

*Printed at :*
**Sri Chaitanya Offset Printers**
Vijayawada - 520 002

*Price :*
Paperback : Rs. 70/-
Hard Bound : Rs. 100/-

ఈ పుస్తకం పై వచ్చే పారితోషికం
**కరుణశ్రీ సేవాసమితి**
(హైదరాబాద్) వారికి చేరుతుంది.

# మా మనవి

**తిరిగి** యిన్నేళ్ళకు మాదిరెడ్డి సులోచన నవలలు మీ ముందుకు వచ్చాయి. దాదాపు నలభై యేళ్ళ క్రితం, అచ్చమైన తెలంగాణా వాతావరణం, పొందికైన మానవ సంబంధాలూ కలగలిపి చక్కని యితివృత్తాలు ఆమె సాహిత్యంలో కనిపిస్తాయి. డెబ్బై పైగా నవలలు ఆమె రచించారు. వాసిలోనూ, రాసిలోనూ కూడా సులోచన రచనలు ఎన్నతగినవే. ఆమె ప్రమాదవశాత్తూ అకాలమరణం పాలు కాకుండా వుంటే, మరెన్ని మంచి నవలలు రాసి వుండేవారోననేది ఊహకు మాత్రమే మిగిల్చి వెళ్ళిపోయారు.

ఇప్పుడు అంటే నూతన సహస్రాబ్ది తొలిదశకంలో యీ నవలల్ని చదువుతున్నపుడు కొన్ని కొన్ని సందర్భాలలో పాఠకులకు అసహజంగా వున్న భావన కలిగే అవకాశం వుంది. ఎందుకంటే గడచిన నలభై సంవత్సరాలలో ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో గణనీయమైన మార్పులు వచ్చాయి. ఆనాటి రూపాయికి, నేటి రూపాయికి పొంతన లేదు. కొన్ని వూళ్ళపేర్లు, కొన్ని మాటల అర్థాలు సైతం మారిపోయాయి. వేషధారణ మారింది. దూరాలు తగ్గిపోయాయి. భూగోళం గుప్పెట్లో వొదిగిపోయింది. ఆనాడు వంద రూపాయలంటే చాలా పెద్ద మొత్తం. నేడు అది చిల్లరడబ్బు. కనుక ఇలాంటివి మాదిరెడ్డి నవలలలో తారసపడినప్పుడు విజ్ఞులైన మా పాఠకులు కాలంతో అన్వయించుకుని అర్థం చేసుకోగలరని ఆశిస్తున్నాము. ఆచార వ్యవహారాలలో, మాటతీరులో వున్నట్టుండి ఎన్నో మార్పులు వచ్చాయి. గత పదిహేను యిరవై సంవత్సరాలలో యీ మార్పు అత్యంత వేగంగా జరిగింది.

ఎన్ని మార్పులు వచ్చినా మానవనైజాలు, ప్రవృత్తులు ఎన్నటికీ మారవు. ప్రేమ, ద్వేషం, స్వార్థం లాంటి ముడిదినుసుకు యెన్ని తరాలు గడిచినా చలనం వుండదు. అందుకే మాదిరెడ్డి సులోచన కాల్పనిక సాహిత్యంలో మౌలిక అంశాలు నేటికీ నూతనంగానే వుంటాయి. మా సంస్థ 50 సంవత్సరాలలోకి అడుగుపెట్టిన తరుణంలో వుత్తమ విలువలను ప్రోది చేసిన మాదిరెడ్డి నవలలను పునర్ముద్రించడం మాకెంతో ఆనందంగా వుంది. వీటిని తెలుగు పాఠకులు సొంతం చేసుకుని, చదివి ఆనందిస్తారని మా ఆకాంక్ష.

విజయవాడ

నవోదయ పబ్లిషర్స్

1.10.2007

# వారసులు

తీయని కలలు కంటూ నిద్రపోతున్నది బాలామణి. యు ఫోమ్ పరుపు మీద కాదు. చింకి చాపపై పరిచిన చిరిగిన బొంతమీద. ఆమె కలల్లోకి వచ్చేది రాకుమారుడు కాడు, జమీందారు కాడు. కనీసం అందమైన ఆరడుగుల సుందరాకారుడు కాడు. టీచర్ మార్తమ్మ కొడుకు విల్సన్. అంతకు ముందు రోజే పట్నం నుండి అతడు వచ్చినట్టు చెప్పింది టీచర్.

బాలామణి మామూలుగా తలుపుతట్టింది పాలు పోద్దామని.

'పరమ పితా, పరవినుతా!'అనే సన్నని గొంతుతో పాట పాడుతూ మార్తమ్మ కాదు తలుపు తీసింది, చారల పైజమా వేసుకున్న ఒక యువకుడు తలుపు తీశాడు. అతను నలుపేకాని నలుపులో నాణ్యత కనిపించింది బాలామణికి.

"ఎవరూ?"

"పాలు దెచ్చిన-" అన్నది కంగారుగా. అతను సన్నగా నవ్వాడు. ఆమె హృదయం జల్లుమంది.

"మమ్మీ, పాలు వచ్చాయి."

"ఆఁ- వస్తున్నా" అతని తల్లి తళతళ మెరిసే స్టీల్‌గిన్నె తీసుకుని వచ్చింది. అతను లోపలికి వెళ్ళిపోయాడు. అతని నడక ప్రత్యేకంగా కనిపించింది బాలామణి కళ్ళకి.

"బాలా! వాడు మా అబ్బాయే. హైదరాబాదులో డాక్టరీ చదువు తున్నాడని చెప్పలేదూ" మార్తమ్మ అన్నది.

"ఆ..... ఆ యాదికొచ్చింది?" బాలామణి పాలచెంబు పావులోకి వంచింది.

"ఏమే నీళ్ళు కలిసినట్టున్నాయి" మార్తమ్మ పాలలో వేలు ముంచి చూచింది.

''అంత అనుమానమయితే పిండేటప్పుడు రారాదూ పంతులమ్మా'' బాల అడిగింది.

"మేము పిండేటప్పుడు వచ్చినా, నాల్గు కళ్ళుపెట్టి చూచినా మీరు చేసే పని మానుతారుటే" ఆమె నవ్వింది.

బాల అక్కడే నిల్చుంది-విల్సన్ వస్తే మరోసారి చూద్దామని, ఆమె కోర్కె నెరవేరనే లేదు. అతన్ని తన ఊహల్లోకి ఆహ్వానిస్తూ మిగతా ఇళ్ళల్లో పాలు పోసింది. దినమంతా అతన్ని జ్ఞాపకం చేసుకుంటూ గడిపింది. ఒకసారి అతని తెల్లని పలువరస కనిపించి మాయం అయింది. మరోసారి అతని నొక్కుల జుట్టు ఆమె హృదయాన్ని మెలికలు తిప్పింది. సాయంత్రం తడిచేత్తో జుట్టు వెనక్కు దువ్వుకుంది. గూట్లో వున్న రెమి పౌడర్ చేతిలోకి పోసుకుని ముఖానికి పులుముకుంది. చాదుబొట్టు పెట్టుకుంది. అద్దంలో ముఖం చూసుకుంటే బూజు, బూజుగా కనిపించింది. పమిటచెంగుతో ముఖం మరోసారి తుడుచుకుని బయటికి వచ్చింది.

"అమ్మా! పాలచెంబేదే!''

"ఎందుకు?'' చొప్ప నరుకుతున్న మల్లమ్మ తాపీగా అడిగింది.

"రాతావులు (వాడుక) పొయ్యవద్దా యేం?''

"యాదయ్య పొయ్యిండు'' అన్నది.

"ఆణ్ణి నీల్లు చేది పొయ్యమన్నగద.''

"నువ్వు చేదరాదూ! అట్లనే యెసరుపెట్టు. సద్దిబువ్వ లేదు'' అని మళ్ళీ తన పనిలో లీనమయింది. బాలామణి కోపమంతా చేదమీద చూపింది.

"ఓ బాలమ్మతల్లీ! నీవు నీల్లు చేదకుంటే మానాయె. ఆ బొక్కెన ఇరగ్గొట్టకే'' మల్లమ్మ కేకలు వేసింది.

"ఏందే...'' తడిక తోసుకుని కొమరయ్య వచ్చాడు. బాలామణి హడిలి పోయింది. తండ్రి రాత్రిపూట మనిషి కాడు. ఎవరు ఏ చిన్న తప్పు చేసినా చావతంతాడు.

"ఏం లేదే అయ్య! హన్మండ గుడికాడ మల్లన్న కత చెప్తుండలే" అన్నది.

"ఎవరూ? జగ్గోల్లేనా! అయిపోవచ్చులేవే"అన్నాడు. స్తంభానికి చేరబడి చుట్ట వెలిగించాడు. బాలామణి గబగబ వంట ప్రయత్నంలో పడింది. ముదిరిపోయిన బెండకాయ ముక్కలుంటే వేసి దప్పలం పెట్టింది. మల్లమ్మ చొప్ప నరుకుడు కానే లేదు. పాలు పొయ్యడానికి వెళ్ళిన యాదయ్య, ఆటలకు పోయిన నర్సిమ్మ, సక్కుబాయి వచ్చారు. ఎవరి కంచం వాళ్ళు పెట్టుకున్నారు. అయ్యకు మాత్రం బాలామణే పెట్టింది.

"ఒరేయ్! పోరలు కాల్లు జేతులు ఏం కడగరా?"

"అప్పుడే కడ్గినమే అక్క" నర్సిమ్మ బొంకాడు.

"ఎప్పుడ్రా? ఫో... ఫో..." తప్పదన్నట్టు యిద్దరూ వెళ్ళి బయటవున్న నీళ్ళకాగులో చేతులు ముంచారు. అది చూచిన యాదయ్య చెరొక్కటి అంటించాడు.

"ఏందిర! చిన్న పోరల జూస్తె ఓర్వవు-" మల్లమ్మ దీర్ఘం తీసింది.

"నీ యవ్వ నీలన్నీ ఖరాబు జేసింద్రే"అతను కంచం పెట్టుకున్నాడు.

కొమరయ్య లేచాడు.

"బాలా! ఓ బాలమ్మా! కూరేందే..." బాలామణి గబగబ తల్లి దగ్గరకొచ్చింది. ఆమె చేతిలోని కత్తి లాక్కుంది.

"అమ్మ నేను నరుకుత, నువ్వు అయ్యకు బువ్వపెట్టవే" ఆమె లేచి తల, చీర దులుపుకుంది. తల్లి లోపలికి పోగానే తేలికగా నిట్టూర్చింది. కత్తి చేతితో పట్టుకుంది. మళ్ళీ ఆమె కళ్ళముందు విల్సన్ కదలాడాడు. అతని పలువరస, ఒంకీలజుట్టు, తీరయిన నడక గుర్తుకువచ్చి చిన్నగా నవ్వుకుంది.

"అమ్మో?.... నేనేం జేతు దేవుడో..." తల్లి అరుపులు విని ఈ లోకంలోకి వచ్చింది.

"సన్యాసిదానా! నీ యక్క ఇంట్లకూసుండవు కూరెగురు చేసుకోరే..." మరో రెండు దెబ్బలు వినిపించాయి.

"రోజూ నీసు కావాల్నంటే యేడదెత్త?"

"మళ్ళీ మాట్లాడితే బొక్కలిరగ దంత - బాలా..."

"పిల్సినావయ్యా?" బాలామణి పరుగుపెట్టింది.

"ఆఁ మార్తమ్మ తాన వొయ్యి గింత కూర యేపిచ్చుకురా..."

"అట్లనే అయ్య" చిన్న గిన్నె తీసుకుంది. విల్సన్‌ను చూడవచ్చు అన్న భావమే ఆమెను ఆనందలోకాలకు తీసుకుపోయింది. రెండడుగులు వేసింది.

"ఉండే పోరీ? ఇంత రాతిరి ఒక్కదానవుబోతావు! యాదిగా-నువ్వు బోరా..." కొమరయ్య మళ్ళీ అన్నాడు. యాదయ్య లేచాడు. బాలామణి ఉత్సాహమంతా నీరుగారిపోయింది.

"కొమురయ్యా, ఓ కొమ్రయ్యా...." అరుచుకుంటూ వచ్చాడు బిచ్చపతి, ఆ ఊరి పంచాయతీ బోర్డు మెంబరు సీతారాంరెడ్డి నౌకరు. కూర సంగతి మరచిపోయారందరూ."

"ఏందిరా బిచ్చాలూ?"

"ఏం లేదే! మా అయ్య పెద్దావు ఈనింది. పాలు బోసుక పొమ్మన్నడు" బిచ్చాలు వచ్చి కూర్చున్నాడు.

"ఎప్పుడు యీనింది?"

"మొన్న మాపటాల్ల. పూటకు మూడు శేర్ల పాలిస్తదే."

"ఆల్లకేంరా మేత పెడ్తరు. జున్ను అయిత లేవు?"

"రేపటికి నాలుగు దినాలు..." వాళ్ళు లోకాభిరామాయణంలో మునిగిపోయారు. బాలామణి వెళ్ళి చాప పరిచి, దానిమీద బొంతేసుకుని పడుకుంది. మిగిలిన పిల్లలు భోజనాలు కానిచ్చి అక్క ప్రక్కన ఒరిగి పోయారు. నిద్రబట్టింది, రాత్రంతా కలలే! విల్సన్‌ను గూర్చిన కలలే.

"బాలా.... ఓ పిల్లా లేవే తెల్లారిపోయింది. పాలు పోసి రావాల్నే." మల్లమ్మ అరుపులు బాలామణి కలను చెదరగొట్టాయి.

"ఏందమ్మా!" బద్ధకంగా వళ్ళు విరుచుకుంది.

"లేవు బిడ్డా, రాతిరి పలుగోలె పంతివి. కడుపు పీక్కుపోయింది సూడు" తల్లి హృదయం తల్లడిల్లిపోయింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=878**

* * *